DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, డిసెంబర్ 28, 2025

# బలరామావతారంలో భక్తులను అలరించిన భద్రాద్రి రామయ్య



## వైభవంగా సాగుతున్న అధ్యయనోత్సవాలు

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారు బలరామవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా రామాలయంలో బలరామావతారంలో అలం కరించిన స్వామివారిని భక్తుల సందర్శనార్థం కాసేపు బేడా మండపంలో వేంచేపు చేశారు.


భద్రాచలం, డిసెంబర్ 27 (డిడి9 వార్త)

11 లో



- మాట తప్పిన నేతలు విశ్వాసం కోల్పోతున్నారు. !
- సింగారం పంచాయతీ వివాదం ముదురుతోంది..
- నాయకుల మధ్య ఘాటు మాటల యుద్ధం..
- పార్టీకి పెను నష్టం ముంచుకొస్తోందా ..
- హైకమాండ్ దృష్టికి చేరుతున్న ఫిర్యాదులు..

# పాయంకు కోవర్టుల సెగ



పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో కోవర్టుల కలకలం మరోసారి తెరపైకి వచ్చింది. పార్టీలోనే ఉండి ప్రత్యర్థులకు మద్దతిచ్చే నేతలపై అసంతృప్తి వెల్లువెత్తుతోంది. సమితి సింగారం పంచాయతీ కేంద్రంగా వివాదం ముదిరింది. మాట తప్పారన్న ఆరోపణలతో మండల స్థాయిలో ఘాటు మాటల యుద్ధం కొనసాగుతోంది. టిడిపి నేతల ప్రెస్ నోట్ కు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కౌంటర్ ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థి బచ్చల భారతి బహిరంగ హెచ్చరికలు జారీ చేశారు. రాబోయే జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలపై ఈ చీలికల ప్రభావం పడే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. హైకమాండ్ దృష్టికి ఈ వ్యవహారం చేరే అవకాశాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిడి9 వార్త

11 లో





# గోదారమ్మ చెంత 'ఏరు' కోలాహలం

- విద్యార్థులతో కలిసి డాన్స్ వేసిన జితేష్ వి. పాటిల్
- వైభవంగా 'ఏరు' ఫెస్టివల్ ఫ్లాష్ మాబ్ నృత్యాలు
- నదీతీరంలో వెల్లివిరిసిన ఆటపాటల సందడి
- వైకుంఠ ఏకాదశి వేళ భద్రాద్రిలో నూతన అధ్యాయం
- వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా 'ఏరు' పండుగ
- ఏరు' ఫెస్టివల్లో విద్యార్థుల ఉత్సాహం!
- వైకుంఠ ఏకాదశి వేళ భద్రాద్రిలో నూతన ఒరవడి
- పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా వినూత్న కార్యక్రమం: కలెక్టర్ జితేష్ వి పాటిల్

2 లో



## ఎంత అధ్వాన్నమో
# ఈ పైపులైన్ పనులు

- మేడారం జాతర రహదారిపై నాణ్యతలేని కల్వర్టు నిర్మాణం
- మంత్రుల ఆదేశాల లెక్కచేయని అధికారులు
- కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంగా కొనసాగుతున్న నాసిరాక నిర్మాణాలు
- పైపుల కింద సిమెంట్ కాంక్రీట్ లేకుండా మట్టితో పూడ్చివేత
- పనుల పేరుతో లక్షలాది రూపాయల దుర్వినియోగం చేస్తున్నారని ఆగ్రహం
- క్వాలిటీ కంట్రోల్ అధికారుల తనికీలు శూన్యం
- జాతర పనులపై అధికారుల పర్యవేక్షణ లోపం

12 లో

# 2025లో నేరాలకు కట్టడి

- రామగుండం పోలీస్ కమిషనరేట్ ఘన విజయం
- ముందస్తు పోలీసింగ్, పటిష్ట నిఘాతో పెరిగిన ప్రజల నమ్మకం
- నూతన సంవత్సరంలో మరింత భద్రతే లక్ష్యం
- సీపీ అంబర్ కిషోర్ ఝా



11 లో



2 లో

# భద్రాద్రిలో ఆధ్యాత్మిక వైభవం

- వేదమంత్రాల సాక్షిగా గోదావరికి 'దివ్య హారతి'
- శంఖనాదాలు, రామనామ స్మరణతో మారుమోగిన నదీ తీరం
- కోటి తీర్థాల సంగమం గోదావరి: అర్చకుల వెల్లడి

# గోదారమ్మ చెంత 'ఏరు' కోలాహలం

**భద్రాచలం, డిసెంబర్ 27 (డిడి9 వార్త)**
వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన ఏరు ఫెస్టివల్ ఫ్లాష్ మాబ్ నృత్యాలు భద్రాద్రి చరిత్రలోనే ఒక విశిష్ట పండుగ వాతావరణాన్ని సృష్టించాయి. గోదావరి నదీ తీరంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థినీ విద్యార్థులకు మరిచిపోలేని అనుభూతిని అందించింది. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తున్న వేళ, హోదా, అధికారాన్ని పక్కనబెట్టి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక్కసారిగా డ్యాన్స్ లో పాల్గొని అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. కలెక్టర్ వేసిన స్టెప్పులు అక్కడి వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చి, పిల్లల ముఖాల్లో చిరునవ్వులు విరబూయించాయి. ఏరు ఫెస్టివల్ లో భాగంగా నిర్వహించిన ఫ్లాష్ మాబ్ పర్ఫార్మెన్స్ లో విద్యార్థినీ విద్యార్థులు ఒకేసారి నృత్యాలు చేయడంతో గోదావరి కరకట్ట ప్రాంగణమంతా ఆటపాటలతో మారుమ్రోగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శ్రీ సీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవం, వైకుంఠ ద్వార దర్శనం వంటి పవిత్ర కార్యక్రమాలతో పాటు విద్యార్థులలోని కళా సృజనాత్మకతను ప్రోత్సహించడమే కాకుండా నదుల పట్ల అవగాహన పెంపొందించ



డమే ఈ కార్యక్రమాల లక్ష్యమని తెలిపారు. ఫ్లాష్ మాబ్ అనంతరం ముత్యాలు చేసిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రశంస పత్రాలను అందజేశారు. ఫ్లాష్ మాబ్ అనంతరం నిర్వహించిన నదీ హారతి కార్యక్రమం ద్వారా నదుల సంరక్షణ, ప్రాధాన్యతపై ప్రజల్లో చైతన్యం కలిగించడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యాటక అభివృద్ధి లక్ష్యంగా ఈ నెల 22 నుంచి వివిధ ప్రాంతాల్లోని పర్యాటక కేంద్రాలను ప్రోత్సహించే కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఇలాంటి




వేదికలు విద్యార్థినీ విద్యార్థులలో దాగి ఉన్న కళా నైపుణ్యాలను వెలికి తీసి, వారి మేధాశక్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్న కలెక్టర్, ఇదే స్పూర్తితో రాబోయే స్టేజ్ ప్రోగ్రాంలో కూడా విద్యార్థులు ఉత్తమ ప్రదర్శనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వర్, ఏఈ వెంకటేశ్వర్లు, భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ దొర, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ప్రజల కోసం అంకితభావంతో పనిచేయాలి

- **ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పాలన సాగించాలి**
- **మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్, డిసెంబర్ 27 (డిడి9 వార్త):** నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రజల కోసం అంకితభావంతో పనిచేయాలని, గ్రామాల్లో ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ గ్రామస్తులకు అందుబాటులో ఉండాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గ్రామాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తే ప్రభుత్వ పరంగా అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. శనివారం హుస్నాబాద్ నియోజకవర్గం, సైదాపూర్ మండలం వెన్కేపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ముని పాల సునీత రవిని మంత్రి పొన్నం ప్రభాకర్ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి సర్పంచ్,



ఉపసర్పంచ్, వార్డు సభ్యులు సమన్వయంతో పనిచేయాలన్నారు. వచ్చే ఎండా కాలంలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధుల కోసం వెనకాడకుండా తమను సంప్రదించాలని, అర్హమైన పనులకు నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నిరంతరం గ్రామాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మేడిపల్లి సత్యం, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు పలువురు సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన సంప్రదాయాలతో గిరిజనులను ఆకట్టుకుంటున్న మ్యూజియం

**భద్రాచలం, డిసెంబర్ 27 డిడి9 వార్త :** గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, పాతకాలపు వస్తువులను గిరిజన మ్యూజియంలో పొందుపరచడంతో విద్యార్థినీ విద్యార్థులకు ఆకర్షణీయంగా ఉండడంతో పాటు పాతకాలపు గిరిజనుల ఆచార వ్యవహారాలు తెలుసుకునే అవకాశం కలుగుతుందని భద్రాచలం దివ్య హైస్కూల్ ప్రిన్సిపాల్ కెవి రమణ, ఏ భారతి అన్నారు. శనివారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను భద్రాచలం దివ్య హైస్కూల్ ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న బాల బాలికలు 170 మంది మరియు 08 మంది ఉపాధ్యాయునీలు సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్లుప్తంగా తిలకించి చిన్నపిల్లలు సరదాగా మ్యూజియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్రీడా స్థలంలో ఆటలు ఆడుకున్న అనంతరం ప్రిన్సిపాల్ లు మాట్లాడుతూ అంతరించి పోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం బాల బాలికలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటి యొక్క చరిత్రను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా తెలుగులో ముద్రించి ప్రదర్శించడం వలన విద్యార్థులకు పూర్తి స్థాయిలో అవగతమైందని, మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం విద్యార్థులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందని అన్నారు.



# భద్రాద్రిలో ఆధ్యాత్మిక వైభవం

భద్రాచలం, డిసెంబర్ 27 (డిడి9 వార్త ) శ్రీరామచంద్రమూర్తి కొలువై ఉన్న పుణ్యక్షేత్రం భద్రాచలంలో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. శనివారం సాయంత్రం వేదమంత్రాల ఉచ్చారణ, మంగళకరమైన శంఖనాదాల మధ్య గోదావరి నదికి 'దివ్య హారతి' కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. నదీ తీరమంతా "రామ లక్ష్మణ జానకి జై - బోలో హనుమాన్ కి జై" అనే జయజయధ్వానాలతో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ప్రకృతి ఆరాధనే భారతీయ సంస్కృతి ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గోదావరి నది విశిష్టతను భక్తులకు వివరించారు. పురాణాల ప్రకారం గోదావరి నదిలో నిత్యం కోటి తీర్థాలు ప్రవహిస్తాయని, ఇది అపారమైన మహిమ కలిగిన నది అని కొనియాడారు. వేద కాలం నుంచే నదులను తల్లిగా భావించి పూజించే సంప్రదాయం ఉందని, 'సూక్తుల' ద్వారా కష్టాల నుంచి గట్టెక్కించాలని ప్రకృతి మాతను ప్రార్థించడం మన సంస్కృతిలో భాగమని తెలిపారు. రామాయణ కాలంలో అరణ్యవాసం సమయంలో సీతాదేవి సైతం గోదావరిని దేవతగా పూజించిందని, నదీ వనరులే మానవ జీవనానికి ఆధారామని ఆమె పేర్కొన్న వైనాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అర్చకులు నదికి పుష్పాలు సమర్పించి, పంచ హారతులు ఇచ్చారు. ఈ వేడుకను వీక్షించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీపాల వెలుగుల్లో గోదావరి తీరం వెలిగిపోయింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, దేవస్థానం ఈఓ దామోదర్ రావు, భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ దొర,పలువురు అధికారులు మరియు భక్తులు పాల్గొని గోదావరి మాతకు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.



# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలి

- **- జీఓ 252ను సవరించాలని అడిషనల్ కలెక్టర్‌కు టీఎస్‌జేయూ వినతి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ ఎం.ఎస్. నెం. 252లోని లోపాలను వెంటనే సవరించి, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి ను యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకగా కలిసి, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.



ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. ప్రస్తుతమున్న జీఓ 252 నిబంధనల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు, చిన్న పత్రికలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వార్తలు సేకరిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిబంధనలను సరళీకృతం చేయాలని కోరారు.జిల్లా అడిషనల్ కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి మాట్లాడుతూ జీఓ 252లోని లోపాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ అందేలా చూడటంతో పాటు, చిన్న పత్రికల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్.జె.యు ములుగు జిల్లా జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజువర్ధన్ స్టేట్, సీనియర్ జర్నలిస్ట్ మాట్ల సంపత్ ఉపాధ్యక్షులు నాగపురి హరినాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల రాజు కమిటీ సభ్యులు పెండల బిక్షపతి కోటిలింగాచారి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వైపు ప్రజలు

- **బిఆర్ఎస్ పార్టీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ.**
- **రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి సమక్షంలో పలువురు చేరికలు.**

**డిడి9వార్త / రామగుండం డిసెంబర్ 28:**




రామగుండం నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ వైపు కెసిఆర్ ని ముఖ్యమంత్రిగా ఎప్పుడు చూద్దామా అని ఎదురు చూస్తున్నారు. రామగుండంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేస్తున్న అరాచకపు పాలన చరమగీతం పాడేందుకు సన్నద్ధులై ఉన్నారని రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా చేసేందుకు ఎదురుచూస్తున్నారని బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి పేర్కొన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శనివారం జరిగిన కార్యక్రమంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను హరీష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా సమస్యలపై బలంగా పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ లోకి ఈ ప్రాంత (టిఆర్ఎస్.డి) కార్పొరేషన్ ప్రెసిడెంట్ నీలం బిక్షపతి తదితరులు వ్యాల్ల హరీష్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ... రామగుండంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజలను మానసికంగా వేధిస్తూ షాపులు ఇండ్లు కూల్చివేస్తూ అరాచక పాలన సాగిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో తగిన మూల్యం అధికారులు చెల్లించుకుంటారని, ఇప్పటికే రామగుండం ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు, రాష్ట్రంలో కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చూసేందుకు ఎదురుచూస్తున్నారని అన్నారు. రామగుండంలో ఎమ్మెల్యేను చిత్తుగా ఓడించేందుకు ప్రజలు నిర్ణయం తీసుకున్నారని, భవిష్యత్తులో ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా పోరాడేందుకు ప్రజలు సహకరించి కలిసి రావాలని కోరారు. ఇకనుండి రామగుండంలో ఎలాంటి ఆపద వచ్చిన ఏ చిన్న షెడ్డును అభివృద్ధి పేరిట కూల్చివేతకు అధికారులు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు తీసుకువచ్చిన నోటీసు ఇవ్వకుండా ఇబ్బంది పరిస్తే ఎదురు తిరగాలని మీకు అండగా న్యాయపరంగా పోరాడేందుకు అండగా నిలుస్తానని హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎక్కడ ఉన్న చిరు వ్యాపారులు సింగరేణి స్థలాల్లో నిర్ణయించుకున్నా ఇండ్లు దుకాణాలను తొలగించే అధికారం సింగరేణికి, మున్సిపల్ అధికారులకు కూడా లేదని అన్నారు. కార్మికులు ఈ ప్రాంత అభివృద్ధి దృష్ట్యా భూమి పొరల్లోకి వెళ్ళి రక్తాన్ని చిందిస్తూ వెనుకాడకుండా దేశానికి వెలుగులు పంచుతున్నారని ఈ ప్రాంత అభివృద్ధికి ఇక్కడి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ కార్పొరేటర్లు ఎన్వి రమణారెడ్డి, బొబ్బిలి సతీష్, మెరుగు చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, మహిళ ఉద్యమకారిణి పర్శ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, శ్రీ హరి, బోట్ల పోషం, నీలం భిక్షపతి, నడిపల్లి సాయి, ఎండీ.అతహరుద్దిన్, రహమాన్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, యువరాజ్ నేత, ఉదయ్, శ్రీనివాస్ రావు, బొడ్డుపల్లి రాజు, మోబిన్, కొండ సురేష్, పోయిల రవి, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ శిక్షణకు ఎంపికైన విద్యార్థులు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

జిల్లాలోని టాస్క్ శిక్షణ కేంద్రం ద్వారా తుది దశ మూల్యాంకనంలో ఎంపికైన 12 మంది విద్యార్థులకు శనివారం జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ తన ఛాంబర్లో టెలిపెర్ఫార్మెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నుండి జారీ చేసిన నియామక పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో జిల్లాలోని టాస్క్ ములుగు రీజినల్ సెంటర్లో టెలిపెర్ఫార్మెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సహకారంతో డిసెంబర్ 1, 2025న ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించబడిందని తెలిపారు. ఈ డ్రైవ్‌లో మొత్తం 60 మంది విద్యార్థులు పాల్గొనగా, మొదటి దశ స్క్రీనింగ్ అనంతరం 22 మంది విద్యార్థులు రెండో దశకు ఎంపికై, వారికి సంస్థ ద్వారా ఒక వారం పాటు శిక్షణ అందించడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమములో మేనేజర్, ములుగు రీజినల్ సెంటర్ మురళి కృష్ణ, ఎంపికైన 12 మంది విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఆరోగ్యానికి నడక చాలా మంచిది

- **త్రివర్ణ పార్క్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బి అజయ్ సారధి రెడ్డి**

**డి డి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 27:**

మహబూబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు ఇందిరా గ్రౌండ్ లో గల త్రివర్ణ పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ ఎస్ వి ఎల్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన త్రివర్ణ పార్క్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు నడవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని అన్నారు వ్యాయామం ద్వారా మానసిక ఉల్లాసం ఉత్సాహం ఉంటుందన్నారు సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న ఆరోగ్య సమస్యలను పరిరక్షించుకోవాలంటే ప్రతిరోజు నడవాలి అని వాకింగ్ ద్వారా వివిధ రకాల ఆరోగ్య సమస్యలు రాకుండా మనిషి స్వేచ్ఛగా జీవించే ఇలా ఆరోగ్యం సహకరిస్తుందన్నారు కావున ప్రతి ఒక్కరూ నడవాలన్నారు ఈ సందర్భంగా గతంలో త్రివర్ణ పార్క్ కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు తమ స్వార్థానికి కబ్జా చేయాలని చూస్తే దాన్ని పరిరక్షించి త్రివర్ణ పార్కుగా నామకరణం చేసి 50 లక్షలు వెచ్చించి అభివృద్ధి చేశామన్నారు భవిష్యత్తులో త్రివర్ణ పార్క్ అభివృద్ధికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని సభ్యులందరూ సమాజ సేవకు తమ వంతు కృషి చేయాలని ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పార్కు అభివృద్ధి మరియు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ముందుకు వెళతానని బి అజయ్ సారధి రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా పార్కు కబ్జా కాకుండా 50 లక్షలు వెచ్చించి అభివృద్ధి చేసి కాపాడిన బి అజయ్ సారధి రెడ్డి గారిని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు అనంతరం ఇటీవల అవార్డు అందుకున్న నాల్ల ప్రకాష్ గారిని సన్మానించారు మరియు సీనియర్ వాకర్స్ అందరినీ సన్మానించి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు ఈ ఈ కార్యక్రమానికి విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో రఫీ నాళ్ళ ప్రకాష్ మాజీ ఎంపీటీసీ ముత్యం వెంకన్న కొలగాని వెంకన్న సుభాష్‌గౌడ్ జానీ లింగారెడ్డి ,సత్య నారాయణ, సాధిక్, గసికంటే వెంకన్న, ప్రభాకర్, చారీ, బషీర్, విజయ్, సునీల్, అశోక్, బెజ్జం రమేష్, సూరయ్య, నర్సింహ రావు, రాములు, నర్సయ్య, పెరుగు కుమార్ మరియు వాకర్స్ తదితరులు పాల్గొన్నారు

# మంథని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరుపుకోవాలి

- **మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్**

**మంథని, డిసెంబర్ 27(డిడి 9 వార్త)**

మంథని నియోజకవర్గం, మంథని బ్లాక్ పరిధిలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాలుమరియు పాలకుర్తి మండలం (4 గ్రామాలు) లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంథని బ్లాక్ పరిధిలోని అన్ని మండల పార్టీ అధ్యక్షులు, అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు తమ తమ గ్రామాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ కోరడమైనది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడమే కాక పథకాన్ని నిర్వీర్యం చేసే బీజేపీ ప్రభుత్వం కుట్రలకు నిరసనగా అన్ని మండల కేంద్రాలు గ్రామాలలో మహాత్మా గాంధీ విగ్రహానికి లేక చిత్రపటానికి పూలమాలలు వేసి ధర్నాలు చేయాలి అని పిలుపును ఇచ్చారు.





# ప్రి మెట్రిక్ స్కాలర్షిప్ పై గూడూరులో అవగాహన కార్యక్రమం

**మహబూబాబాద్ జిల్లా డి డి 9 వార్త బ్యూరో. డిసెంబర్ 27:**

శనివారం జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి కె. శ్రీనివాసరావు జిల్లాలోని 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న షెడ్యూల్ కులముల బాలబాలికలకు జెడ్ పి ఎస్ ఎస్ (బాలుర) పాఠశాల గూడూరు నందు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ 5 వ తరగతి నుండి 8వ తరగతి చదువుతున్న షెడ్యూల్ కులముల బాలురకు సం. 1000/ షెడ్యూల్ కులముల బాలికలకు రూ.1500/ మరియు 9,10 తరగతులు చదువుతున్న షెడ్యూల్ కులముల బాల బాలికలకు సాలిన 3500 / (డేస్ స్కాలర్) రెసిడెన్షియల్ విద్యార్థిని విద్యార్థులకు రూ. 7000 / ప్రభుత్వం స్కాలర్ షిప్ అందించనున్నట్లు మరియు 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుతున్న బాలబాలికలు కేవలం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న వారు మాత్రమే అర్హులని అదేవిధంగా 9 వ తరగతి మరియు 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నవారు అర్హులని తెలిపినారు. పూర్తి వివరాల కోసం, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గూడూరు పాల్గొన్నారు.

# మంథనిలో కన్నుల పండువగా అయ్యప్ప స్వామి వారి శోభాయాత్ర

**మంథని, డిసెంబర్ 27: (డిడి 9 వార్త);**

మంథని పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామివారికి శనివారం ఉదయం ఆరట్టు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు,పూజలు నిర్వహించిన అనంతరం పట్టణ శివారులోని గోదావరి నదిలో అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహానికి అయ్యప్ప దీక్షాపరులంతా కలసి చక్రస్నానాన్ని కన్నుల పండువగా జరిపించారు. అనంతరం అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని అలంకరించిన ప్రత్యేక రథంలో ఉంచి మంథని పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లగా పట్టణంలోని మహిళలంతా హారతులతో స్వాగతం పలికారు. స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. పట్టణ పురవీదులు అన్ని స్వామియే అయ్యప్ప, స్వామి శరణం అయ్యప్ప అంటూ స్వామివారి నామస్మరణలతో మారుమ్రోగిపోయాయి. ఊరేగింపు సమయంలో అయ్యప్ప స్వామి దీక్షపరులు విభూది పూసుకుంటూ డీజే సౌండులో వచ్చే అయ్యప్ప స్వామి భక్తి పాటలకు భక్తి పారవశ్యంతో స్వాములు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.శోభాయమానంగా జరిగిన స్వామి వారి ఊరేగింపులో దేవాలయ అర్చకుడు నాగేశ్వరశర్మ, గురుస్వామి మియ్యాపురం భద్రయ్య, అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నూకల శంకర్, దీక్షపరులు ఎమ్మెస్ రెడ్డి, మల్కా రామారావు, ఎల్లంకి వంశీ,జక్కుల చందు,కంది కృష్ణారెడ్డి, మియ్యాపురం సదానందం. బోయిని పుల్లయ్య, జేజి బాబు, జంబోజు సమ్మయ్య, జంబోజు రమేష్, జితేందర్ రెడ్డి, పెండ్యాల శ్రీధర్, గంధం ఆంజనేయులు, మోరే సాయిరాం, చాట్లపల్లి తిరుపతి పటేల్, బుర్ర రాజు గౌడ్, బాల స్వాములు మోరే ఆరవ్,బండారి మణికంఠ అయ్యప్ప దీక్ష పరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించిన సిపిఐ కి వందేళ్లు

- **సిపిఐ పార్టీ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు అంజాద్ పాష**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు మండలంలోని కాసిందోపేట రాయిని గూడెం జంగాలపల్లి గ్రామాలలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో. కమ్యూనిస్టు పార్టీ జెండాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... భారత గడ్డపై కమ్యూనిస్టు పార్టీకి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జెండాలను ఆవిష్కరించడం జరిగింది. భారతదేశంలో అనేక రాజకీయ పార్టీలు పుట్టినాయి ప్రజల మధ్యన కనుమరుగైనాయి కానీ కమ్యూనిస్టు పార్టీ నేటికీ ప్రజా పోరాటాలకు నాయకత్వం వహిస్తూ ప్రజలకు ఉపయోగకరమైన ఉపాధి హామీ చట్టం సమాచార హక్కు చట్టం అటవీ హక్కుల చట్టం భవనిర్మాణ కార్మిక చట్టం కార్మిక చట్టాలను కనీస వేతనాల చట్టం. 10 ధర చట్టాలను తీసుకురావడంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర కీలకం అన్నారు. భూసంస్కరాలు బ్యాంకుల జాతీయ కరణ ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతం కొరకు అనేక ప్రజా ఉద్యమాలను నిర్వహించి సమరశీల పోరాటాలు నిర్వహించిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అనేకమంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు జిల్లా పాలు అమరవీరులైనారన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో తెలంగాణ సాయుధ పోరాటం జరిపి పది లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి 4000 మంది అమరులైనారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు మత సామరస్యం కొరకు అనేక ఉద్యమాలు చేస్తుందన్నారు.



భారత కమ్యూనిస్టు పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు. సిపిఐ పార్టీ ములుగు ఏజెన్సీ జోన్ కార్యదర్శి మంకిడి కృష్ణయ్య మండల కమిటీ సభ్యులు మామిడి నటరాజ్ గ్రామ కమిటీ నాయకులు శవాల సంపత్. జన రాజయ్య జైపాల్. గొంది రవికుమార్ ఆగబోయిన సాంబయ్య. కోరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా లో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 27:**

శనివారం మహబూబాబాద్ జిల్లాలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. మొదటగా మరిపెడ మండల కేంద్రంలో సుమారు 6 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపట్టి, సీసీ, బిటి రోడ్లు, వర్షపు నీటి కాలువ, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం

మహబూబాబాద్ పట్టణంలో 42.28 లక్షలతో ఏర్పాటు చేసిన దివంగత మాజీ మంత్రివర్యులు శ్రీ నూకల రామచంద్రా రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని, అర్హులైన పేదవారికి ప్రభుత్వ పథకాలను అందజేయడమే లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. సి ఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు, డాక్టర్ భూక్య మురళి నాయక్, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, సీతారాం నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, బసవరాజు సారయ్య, ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఇన్చార్జి ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అనిల్ కుమార్, శ్రీ నూకల రామచంద్ర రెడ్డి కుటుంబ సభ్యులు, అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులుకు దూరంగా ఆదివాసీలు

- **పెనుగొండ ఉపేంద్ర రావు**
- **- జీవి మాల్ సహకారంతో**
- **- ఆదివాసి చెంచులకు దుస్తుల పంపిణీ**

**వైరా, డిసెంబర్ 27,డిడి9 వార్త :**

నాగరీకరణ అభివృద్ధి చెందిన ఎంతోమంది ఆదివాసి చెంచులు నేటికీ మౌలిక వసతులకు నోచుకోవడం లేదని, రహదారి, విద్య, వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లయన్స్ క్లబ్ రీజన్ సెక్రెటరీ, వాసవి క్లబ్ జిల్లా అధికారి, ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. రాత్రి వేళలో క్రూర మృగాలు తిరిగే గ్రామాల్లో వారు నివసిస్తున్నారని అలాంటి వారికీ జీవి మాల్ విశిష్ట ఫౌండేషన్ నిర్వాహకులు గుర్రం శ్రీనివాసరావు, సీతల సహకారంతో దుస్తులు అందించటం సంతోషకరంగా ఉందని ఆయన అన్నారు. వైరాలోని వారి స్వగృహం నందు శ్రీశైలం పరిసర ప్రాంతమైన నల్లమల్ల అడవుల్లో వివిధ గ్రామాలలో విద్యను అభ్యసిస్తున్న చెంచుల విద్యార్థిని విద్యార్థులకు దుస్తులను పంపే క్రమంలో అక్కడ ఆశ్రమాన్ని నెలకొల్పి చెంచుల అభ్యున్నతికై కృషి చేస్తున్నటువంటి చెంచుల గురుస్వామి శివరామకృష్ణ స్వామికి సుమారు 47,000 రూపాయల విలువచేసే 150 జతల యూనిఫామ్స్ శనివారం అందజేస్తూ చేస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.అనంతరం శివరామకృష్ణ స్వామి మాట్లాడుతూ చెంచుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని శ్రీశైలంలో త్వరలో చెంచుల కోసం ఒక సత్రాన్ని కూడా నిర్మించాలని నిర్ణయం తీసుకున్నామని ప్రభుత్వాలు కూడా సహకరిస్తున్నాయని పేర్కొన్నారు . జీ.వి మాల్ ఖమ్మం వారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు ఉపాధ్యాయురాలు బండారు సరిత, ఉపాధ్యాయులు రామన అచ్యుత రావు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- **రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క గారి సహాయ సహకారాలతో....**
- **చలి తీవ్రతన ఎక్కువ ఉన్నందున ఊరట్టంలో గ్రామస్థులకు, బాసగూడెంలోని గోత్తికోయ గూడెం వాసులకు నిరు పేదలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి.**



**తాడ్వాయి డిసెంబర్ 27 డిడి 9 వార్త ) ;-**
మండలంలోని , ఊరట్టంలో వృద్ధులకు నిరు పేదలకు , బాస గూడెంలోని గొత్తి కోయ వాసులకు దుప్పట్లు పంపిణి కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి గారు హాజరై పేదలకు , వృద్ధులకు 150 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు....

ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి గారు మాట్లాడుతూ... చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఎవ్వరూ కూడ ఇబ్బంది పడకుండా ఉండాలని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు , అనంతరం గోత్తికోయ గూడెం వాసుల గుడిసెలను పరిశీలించి వారి సమస్యలను మంత్రి వర్యులు సీతక్క గారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. వారికి ఏ సమస్యా ఉన్న తెలుపాలని వారికి భరోసా ఇచ్చారని తెలిపారు...

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు గొంది సరిత , గ్రామ సర్పంచ్ కొమరం శైలజ , సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్ , వార్డు మెంబర్ సభ్యులు దేవులపల్లి రాజయ్య , చర్ప ధనర్జన్ , గజ్జల స్వామీ , చర్ప చంద్ర శేఖర్ , మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్ , పులి గోపాల్ , యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జాలిగపు జంపన్న , గ్రామస్తులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# కస్తూరిబా లో అధునాతన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తా..

- **20 లక్షలతో అదరపు తరగతి గది మరియు టాయిలెట్స్ ప్రారంభం..**
- **పాఠశాలలో మంచినీటి సమస్య లేకుండా చేస్తాం..**
- **పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**మంథని, డిసెంబర్ 27(డిడి 9 వార్త);**
సుల్తానాబాద్ మండలంలోని భూపతి పూర్ కస్తూరి గాంధీ బాలికల విద్యాలయం లో₹ 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టిన మదనపు తరగతి గది మరియు టాయిలెట్స్ ను శనివారం రోజున స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.. ఈ సందర్భంగా విద్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే విజయ రమణా రావుకు జి.సి.డీ.పీ.ఓ కవిత రెడ్డి, ప్రత్యేక అధికారి స్వప్న తో పాటు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. స్వాగత నృత్యంతో పాటు విద్యార్థినిలు చేసిన పిరమిడ్ను ఎమ్మెల్యే స్వయంగా వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. పెద్దపల్లి నియోజక వర్గంలో కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులు చేరేందుకు వారి తల్లిదండ్రులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని సుల్తానాబాద్ మండలంలో ఉన్న కస్తూరిబా పాఠశాల నియోజకవర్గంలోని ప్రత్యేక స్థానం కలిగి ఉందని ఈ పాఠశాలలో చదువుతున్న 360 మంది విద్యార్థులకు అన్ని రకాల వసతులను కల్పించేందుకు కృషి చేస్తానని విద్యార్థులు 10వ, 12వ తరగతిలో చక్కటి ఫలితాలను తీసుకువచ్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో మరో కొంత మంది విద్యార్థుల శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. పాఠశాలలో మంచినీటి సౌకర్యంకు ఇబ్బందులు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా త్వరలోనే మంచినీటి ఇబ్బందిని తొలగించేందుకు కృషి చేస్తానని అన్నారు. మరో 20 లక్షల రూపాయలతో అదనపు తరగతి గదిల నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు కొందరు పెడదారి పడుతున్నారని వారిని అదుపులోకి తీసుకువచ్చేందుకు పూర్తిస్థాయిలో డ్రగ్స్ ను నిర్మూలించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసి వాటిపై శ్రద్ధ వహిస్తున్నారని రానున్న రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా మాదకద్రవ్యాలను నిర్మూలించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పాఠశాలకు ఏ అవసరం వచ్చిన తనను సంప్రదించవచ్చని విద్యార్థుల విద్య కోసం ఎప్పుడు ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, భూపతిపూర్ సర్పంచ్. పోచంపల్లి చిన్నయ్య, శ్రీ రంగారావు, తిరుమలరావు, నామని రాజిరెడ్డి, వీర గొని రమేష్ గౌడ్, చిలుక సతీష్, కల్లేపల్లి జానీ, స్పెషల్ ఆఫీసర్ స్వప్న, కవిత విజయేందర్ రెడ్డి, లతోపాటు ఉపాధ్యాయినీలు, విద్యార్థినిలతోపాటు పలువురు పాల్గొన్నారు.

# కరీంనగర్ పేరును ప్రపంచస్థాయిలో నిలిపిన ఘనత కొండూరిదే

- **పార్టీలకు అతీతంగా సంఘాలను నడిపించిండ్లు**
- **కొండూరి వీడ్కోలు సభలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని, డిసెంబర్ 27(డిడి 9 వార్త)**
20ఏండ్లు డీసీసీబి చైర్మన్‌గా సేవలు అందించి కరీంనగర్ పేరును ప్రపంచ స్థాయిలో తీసుకెళ్లిన ఘనత కొండూరి రవీందర్‌రావుకే దక్కిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కరీంనగర్‌లోని పద్మనాయక కళ్యాణ మండపంలో జరిగిన కొండూరీ రవీందర్‌రావు వీడ్కోలు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. డీసీసీబి చైర్మన్‌గా పని చేసిన రవీందర్‌రావు పార్టీలకు అతీతంగా సంఘాలను ముందుకు తీసుకెళ్లారని, ఆయన మొదటి చైర్మన్‌గా అయినప్పటి నుంచి వీడ్కోలు వరకు తాను రాజకీయాల్లోనే ఉన్నానని, ఆయనతో కలిసి పని చేసే అవకాశం రావడం ఆనందమన్నారు.సొసైటీలను బలోపేతం చేయడంతో రవీందర్‌రావు కృషి మరువలేనిదని, రాబోయే రోజుల్లో సైతం సంఘాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రభుత్వం గొప్పగాపనిచేయాలని ఆయన కోరారు.





# అంగన్వాడి స్కూల్‌ను సందర్శించిన గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య

**మంథని, డిసెంబర్ 27(డిడి 9 వార్త);**
రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని 2వ సెక్టార్ అంగన్వాడి కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి కొండవేన దివ్య శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో అందుతున్న సేవలు, చిన్నారులకు అందజేస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యా విధానం, భవన సౌకర్యాలు తదితర అంశాలను ఆమె పరిశీలించారు. పిల్లల ఆరోగ్యం, పోషణ, విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని అంగన్వాడి సిబ్బందికి సర్పంచ్ సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి బాలబాలికకు అందేలా చర్యలు తీసుకోవాలని, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారం నాణ్యతపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆమె తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులు, మరమ్మత్తులు, శుభ్రత వంటి అంశాలపై సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ కొండవేన దివ్య హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, విద్యావంతులుగా ఎదగడమే తమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్, ఆయా సిబ్బంది పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల గెలుపొందిన వారికి సన్మాన కార్యక్రమం..

**మణుగూరు, డిసెంబర్ 27 (డి డి 9 వార్త)**
కరకగూడెం మండలం నుంచి బిఆర్ఎస్ పార్టీ బలపరిచి ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డు మెంబర్లను మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు హనుమాన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం మండల కేంద్రంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. ఎన్నికల్లో విజయం సాధించిన ప్రజాప్రతినిధులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఆయన అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ, గ్రామీణ స్థాయిలో పార్టీకి లభించిన ఆదరణ ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, పరిష్కార దిశగా కృషి చేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచేయాలన్నారు. పార్టీ బలంగా ఉన్నప్పుడే గ్రామీణ అభివృద్ధి వేగవంతమవుతుందని పేర్కొన్నారు.

ఈ సన్మాన కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గెలుపొందిన ప్రజాప్రతినిధులు కూడా మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తామని హామీ ఇచ్చారు. ...

## మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలపై వ్యవసాయ అధికారుల సూచనలు



**బోనకల్,డిసెంబర్ 27,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ కలిసి మొక్కజొన్న పంటను పరిశీలించారు,ఈ క్షేత్ర సందర్శనలో భాగంగా ఏడిఏ రైతులకు కాండం తొలుచు పురుగు నివారణకు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను గురించి తెలియజేశారు.

**నష్ట పరిచే విధానం:**

ఈ పురుగు వలన విచ్చిన ఆకులపై రంధ్రాలు వరుస క్రమంలో గమనించ వచ్చు లార్వాలు ఎదిగే అంకురాన్ని తినడం వలన మొవ్వ చనిపోయి గొడ్డు మొక్కగా ఏర్పడును (డెడ్ హార్ట్).ఈ పురుగు ముఖ్యంగా 1020 రోజుల పైరును ఆశిస్తుందని అన్నారు.

**యాజమాన్యం:**

సస్యరక్షణలో భాగంగా ట్రైకోగ్రామా ఖిలోనిస్ కార్డులను ఎకరాకు 4 చొప్పున రెండు విడతలుగా 12 మరియు 22 రోజుల పైరు దశలో విడుదల చేయాలి. క్లోరాంట్రానిలిప్రోల్ 20 ఎస్.సి 0.3 మి.లీ. లేక ఫ్లూబెండమైడ్ 0.2 మి.లీ. ఒక లీటరు నీటిలో కలిపి మొలచిన 1012 రోజుల సమయంలో పిచికారి చేయాలి. 2530 రోజుల పైరులో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను ఎకరానికి 3 కిలోలు ఆకుల సుడులలో వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మరీదు త్రివేణి,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## RG3 GMకు లద్నాపూర్ గ్రామ సమస్యలపై వినతి పత్రం

**మంథని డిసెంబర్ 27 (డిడి 9 వార్త)!**

రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి ఈ రోజు RG3 GM ను లద్నాపూర్ సర్పంచ్ వనం రాంచందర్ రావు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరపున సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

ఈ కార్యక్రమానికి లద్నాపూర్ గ్రామ సర్పంచ్ వనం రామచందర్ రావు హాజరై వినతి పత్రాన్ని సమర్పించారు. ఆయనతో పాటు ఉప సర్పంచ్ అడ్డూరి శ్రీకాంత్, వార్డు సభ్యులు మల్లారపు స్వామి, దుబాసి రంగయ్య, అడ్డూరి సురేష్, బొంగోని అవినాష్ పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు కూడా హాజరై తమ సమస్యలను వివరించారు. గ్రామాభివృద్ధి, మౌలిక వసతులు, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులపై సానుకూల స్పందన ఇచ్చి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ప్రతినిధులు కోరారు. అధికారుల నుంచి సానుకూల స్పందన లభించిందని గ్రామ ప్రతినిధులు తెలిపారు.







## ఇరుకు కల్వర్టులపై శ్రద్ధ చూపని మంథని ఎమ్మెల్యే

- **మానిఫెస్టో కమిటి చైర్మన్ మంథనికి ఏం చేసిండో చెప్పాలే**
- **పదేళ్ల పాలనలో ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాం**
- **నాడు ప్రతిపక్ష పాత్ర పోషించలే..నేడు మంత్రిగా పని చేయట్లే**
- **అందరూ కలిసి పనిచేస్తేనే సమాజం బాగుంటుంది**
- **మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని, డిసెంబర్ 27 (డిడి 9 వార్త)**

ఇరుకు కల్వర్టులో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా కనీసం మంథని ఎమ్మెల్యే కల్వర్టులపై శ్రద్ధ చూపని దుస్థితి నెలకొందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. శనివారం మంథని మండలం అడవిసోమన్‌పల్లి శివారులోని ఇరుకు కల్వర్టును పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ మట్టిలో పుట్టి ఈ మట్టిలో పెరిగిన వాళ్లకు మాత్రమే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే తపన, ఆలోచన ఉంటుందన్నారు. మంథని ఎమ్మెల్యే గురించి తాము పదేపదే చెప్తున్నామని, ఈ ప్రాంతంపై, ఈ ప్రాంత ప్రజలకు ఎమ్మెల్యేకు ప్రేమలేదని, మన గురించి ఏనాడు ఆలోచన చేయడని పదేపదే చెప్తున్నామని అన్నారు. ఇందుకు అడవిసోమన్‌పల్లి సమీపంలోని ఇరుకైక ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు నిదర్శనమన్నారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో తాము డీఎంఎఫ్టీ నిధులో మంథని కాటారం ప్రధాన రహదారి విస్తరణ, పది మీటర్ల వెడల్పుతో కల్వర్టుల నిర్మాణ పనులు చేపట్టామని వివరించారు. కానీ ప్రస్తుతం ఏడు మీటర్ల వెడల్పుతో ఉన్న కల్వర్టులను విస్తరణ చేయాలనే ఆలోచన చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రహదారి విస్తరణతో వాహనదారులు వేగంగా వస్తున్నారని, కల్వర్టుల సమీపంలోకి రాగానే అవి ఇరుకుగా ఉండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి మానిఫెస్టో కమిటి చైర్మన్‌గా ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడిగా ఉండే మంథని ఎమ్మెల్యే ఈ ప్రాంత అభివృద్ధి గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదో ప్రశ్నించాలన్నారు. ఆనాడు తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంథని నుంచి భట్టుపల్లి వరకు రహదారి విస్తరణ, కల్వర్టుల నిర్మాణం చేశామని, భట్టుపల్లి సమీపంలోని వాగుపై వంతెన నిర్మించి అద్భుతంగా చేశామన్నారు. అలాగే గాడుదుల గండి, ఎర్రగుట్ట వద్ద రోడ్డును వెడల్పు చేయించామని, అప్పటి ఆర్అండ్‌బీ అధికారి చందూలాల్ స్వయంగా పర్యవేక్షించి పనులు చేయించారని కొనియాడారు. నాయకులు, అధికారులు చిత్తశుద్ధితో పని చేస్తే ఎలాంటి అభివృద్ధి జరుగుతుందో చేసి చూపించామన్నారు. గతంలో ఇరుకు కల్వర్టుతో ఓ కారు ప్రమాదానికి గురైన సంఘటనతోనే తాము ప్రత్యేక చొరవ తీసుకుని కల్వర్టులను వెడల్పు చేయించామన్నారు. అయితే గతంలో ఐదేండ్లు ప్రతిపక్షంలో నేడు అధికారపక్షంలో మంత్రిగా ఉండి ఏనాడు మంథని ఎమ్మెల్యే చిత్తశుద్ధితో పనిచేయాలేదన్నారు. తాము అధికారంలో ఉండికూడా ప్రతిపక్ష పాత్ర పోషించామని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్లామన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా తాము సమస్యలపై పోరాటం చేస్తూనే ఉన్నామన్నారు. రాజ్యాంగంలో పొందుపర్చినట్లుగా సమాజానికి నాలుగు స్థంభాలైన మీడియా, ప్రజాప్రతినిదులు, అధికారులు సమిష్టిగా పనిచేస్తేనే సమాజం బాగుంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. మీడియా ప్రతినిధులు సైతం ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని, అది మీడియా బాధ్యత అని అన్నారు.

## నాణ్యత విషయంలో రాజీ పడేది లేదు..

- **ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..**
- **పంటల మార్పిడితోనే భూసారం పెంపు..**
- **రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి..**
- **ఆయిల్ ఫామ్ ద్వారా అధిక లాభాలు..**
- **పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు**



**మంథని, డిసెంబర్ 27(డిడి 9 వార్త);**

ఓదెల మండలం కొలనూరు గ్రామంలో సమ్మక్క సారలమ్మల గద్దెల వరకు రూ.95 లక్షల రూపాయలతో నూతన తారు రోడ్డు నిర్మాణానికి మరియు కాల్వశ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి మరియు మీర్జంపేట గ్రామాల్లో సమ్మక్క సారలమ్మల గద్దెల వరకు నూతన బిటి రోడ్డు నిర్మాణ కోసం 2 కోట్ల 55 లక్షల రూపాయలతో మరియు ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం రోజున స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..

రోడ్ల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. రైతులు పంటల మార్పిడి పై శ్రద్ధచూపాలన్నారు. అలాగే రసాయనక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంపొందించుకోవాలని రైతులకు సూచించారు. దీనివల్ల పంటల దిగుబడి పెరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ పంటలను వేసేందుకు శ్రద్ధ చూపాలన్నారు. ఈ పంట వల్ల సుదీర్ఘకాలం లాభాలు వస్తాయన్నారు. వచ్చే జూన్ మాసంలో రైతులకు పంటలపై సూచనలు సలహాలు ఇచ్చేందుకు పెద్దపల్లి నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయ శాస్త్రజ్ఞులతో సదస్సు నిర్వహించనున్నట్టు చెప్పారు. రైతులకు మేలు చేయడమే ఒక రైతు బిడ్డగా తన ధ్యేయమని ఆయన తెలిపారు. ప్రజా పాలనలో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని టేలెంట్ ప్రాంతం నుండి కాలువ నీరు ప్రాంత రైతులకు ఇబ్బంది లేకుండా అందిస్తున్నామని రైతులు పండించిన పంట అనంతరం కొయ్య కాలును కాల్చ వద్దని తద్వారా భూమిలో ఉన్న సారవంతం కోల్పోతా మని తెలిపారు. నియోజకవర్గంలోని కాల్వల్లో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేసేందుకు ఉపాధి హామీ పథకం చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. గతంలో తాను సమ్మక్క సారలమ్మ దర్శనానికి వచ్చినప్పుడు ప్రజల కోరిక మేరకు బీటీ రోడ్డుల నిర్మాణానికి హామీ ఇచ్చానని ఆ హామీ నెరవేర్చడానికి కోట్ల రూపాయల నిధులతో మీ ముందుకు వచ్చానని తెలిపారు. అలాగే రోడ్లపై కేజీ వీల్స్ నడపకుండా చూడాలని రైతులను కోరారు. రోడ్డు నిర్మాణానికి ఇరు ప్రక్కల ఉన్న రైతులు 33 ఫిట్ల రోడ్డు నిర్మాణానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లు ఎంపీపీ లు మార్కెట్ చెర్మన్, సింగల్ విండో చెర్మన్ లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన వైద్య సేవలు..

- ప్రభుత్వ దవాఖానలో క్లిష్టమైన అర్థోస్కోపిక్ వైద్యం..
- వైద్యులకు నా అభినందనలు..
- పెద్దపల్లి శాసనసభ్యులు. చింతకుంట విజయరమణ రావు



**మంథని, డిసెంబర్ 27(డిడి 9 వార్త);**

పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామానికి చెందిన 51 సంవత్సరాల వ్యక్తి గత కొంతకాలంగా తీవ్రమైన భుజం నొప్పితో బాధపడడంతో ఆ వ్యక్తికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలోనే వైద్యం అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్ కు సూచించగా గౌరవ ఎమ్మెల్యే సూచనల మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ క్లిష్టతరమైన ఈ సర్జరీని ఆర్థ్రోస్కోపిక్ సర్జన్ ద్వారా అధునాతన పద్ధతిలో సర్జరీ చేపించడం జరిగింది. ఈ సర్జరీ చేపించడానికి ప్రైవేటు ఆసుపత్రిలో దాదాపు రెండు లక్షల వరకు ఖర్చు అవుతుంది మరియు ఈ సర్జరీని పెద్దపల్లి జిల్లాలోనే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మొట్టమొదటిసారిగా చేయడం జరిగింది. ఈ సర్జరీలో పాల్గొన్న వైద్యులు డాక్టర్ శశికాంత్, ఆర్థ్రోస్కోపిక్ సర్జన్, డాక్టర్ వినయ్ మరియు డాక్టర్ భవాని కి పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు అభినందనలు తెలిపారు.

అదేవిధంగా పెద్దపల్లి జిల్లాలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన 26 సంవత్సరాల నిండు గర్భిణి మహిళ కవల పిల్లలతో పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రికి పురుటి నొప్పులతో రావడంతో ఆ మహిళకు ఆసుపత్రిలో అన్ని రకాల పరిక్షలు చేపించడం జరిగింది. ఈమెకు రక్త పరీక్షలో రక్తకణాలు 50 వేలుగా ఉన్నట్టుగా నిర్ధారించడం జరిగింది. అలాగే సదరు మహిళకు హై బి పి కూడా ఉండడము మూలంగా చేయబోయే ఆపరేషన్ క్లిష్టంగా వుంటుంది అని డాక్టర్లు తెలియజేయగా ఈ క్రమములో కొత్తపల్లి సర్పంచ్ శ్రీ పెర్క రిబ్కా సంతోష్ వెంటనే ఆ మహిళ ఆరోగ్య పరిస్థితిని గౌరవ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావుకి తెలియజేయడం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విజయరమణ రావు ఆ గర్భిణీ మహిళకు పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలోనే ఆపరేషన్ చేయాలనీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీధర్ కి చెప్పడం జరిగింది. వెంటనే స్పందించిన సూపరింటెండెంట్ ఆ గర్భిణి మహిళకు అత్యవసంగా శస్త్రచికిత్స చేపించడం జరిగింది. ఆపరేషన్ చేసిన వైద్య బృందం డాక్టర్ మిరాజ్ ఫాతిమా మరియు డాక్టర్ భవాని. పుట్టిన కవల పిల్లలను SNCU లో అడ్మిట్ చేయడం జరిగింది. తల్లిని ICU లో వుంచి చికిత్స అందిస్తున్నారు. అదేవిదంగా రక్తకణాలు కూడా ఎక్కించి వారిని ప్రాణాపాయం నుండి తప్పించడం జరిగింది. ఈ రెండు సర్జరీలు చేసిన వైద్య బృందాలను మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. శ్రీధర్ గారిని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అభినందించడం జరిగింది. అదేవిధంగా ఇలాంటి ఎన్నో రకాల క్లిష్టతరమైన ఆపరేషన్లు పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలో విజయవంతంగా నిర్వహిస్తున్నందున పెద్దపల్లి జిల్లా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్ని సేవలను ఉపయోగించుకోగలరని గౌరవనీయులైన ఎమ్మెల్యే విజయరమణ రావు గారు ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

## వారాంతపు అంగడి (సంత) ని ఏర్పాటు చేయాలని

# వినతి పత్రం అందజేసిన స్నేహ యూత్..

**మణుగూరు. డిసెంబర్ 27 (డి డి 9వార్త)**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని అశోక్ నగర్ ప్రాంతానికి చెందిన స్నేహ యూత్ కమిటీ, మరియు స్థానిక ప్రజలు సమితి సింగారం గ్రామ పంచాయతీ పరిధిలో వారాంతపు (సంత) ని ఏర్పాటు చేయాలని సమితిసింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ లకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..మణుగూరు మండలం మొత్తంలో ఒకే ఒక సంత పి. వి కాలనీ లో ఉండటం వలన స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని అందుకే సమితిసింగారం గ్రామపంచాయతీ పరిధిలో వారాంతపు సంత ను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ లు మాట్లాడుతూ.. స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారి దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు మదాడి.రాజేష్, కొల్లపిన్ని.మానస, ఊకె.కృష్ణవేణి, బిరుదు రాజుల.దేవి,మంగతాయారు, ఎస్ కె.రహీమ్, మరియు యూత్ కమిటీ సభ్యులు రవి ,సుదర్శన్,వెంకట్, సాంబ,లక్ష్మణ్,రాజు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహా పడిపూజా

**మహాదేవపూర్ డిసెంబర్ 27 ( డిడి 9వార్త )**

భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో హరి హర సుత అయ్యప్ప మహా పడిపూజా శనివారం నాడు వైభవం గా నిర్వహించారు. పి ఏ సి ఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజ కార్యక్రమం లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు పాల్గొని స్వామి వారికీ అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతు ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యత, సద్భావనలను పెంపొందిస్తాయని అన్నారు. ఈ పడి పూజలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ కోట రాజబాబు, తో పాటు అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# అజార్ సినీ ఏరినా' బ్యానర్ లో కొత్త సినిమా పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

**డిడి9వార్త / రామగుండం డిసెంబర్ 28:**

కొత్త వాళ్ళతో " కొత్త సినిమా" *టాలెంట్ ఎవడి సొత్తు కాదు అని నిరూపించి అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించిన దర్శకుడు" అజార్"

సినిమాని మరియు పాటను గురించి అభినందించిన

ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రామగుండం నియోజకవర్గం గోదావరిఖనిలో అజార్ సినీ ఎరినా బ్యానర్ లో అజార్ దర్శకత్వం లో తీసిన సినిమా విడుదలకు ముందే సంచలనం సృష్టిస్తుంది. ఈ సినిమా ఏ చెన్నై కో హైదరాబాద్ కో పోయి ఈ కొత్త సినిమా తీయలేదు. సినిమా దర్శకుడు అజార్ తన సొంత ఖర్చులతో గత కొన్ని సంవత్సరాలుగా కొత్త పిల్లలకు శిక్షణనిస్తూ పెద్ద హీరోలకు దీటుగా తయారుచేసి ఈ సినిమాను తీశారు. ఈ సినిమాకి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ రామగుండం శాసనసభ్యులు ' రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ 'చేతుల మీదుగా విడుదల చేశారు. సందర్భంగా రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ మాట్లాడుతూ ఈ సినిమా దర్శకుడు అజార్ కి ఈ సినిమా యూనిట్ కి ఎల్లప్పుడూ నా వంతు సహకారం ఉంటుందని అన్నారు. ఈ సినిమా దర్శకుడు అజర్ మాట్లాడుతూ ఈ కథ మట్టిలో పుట్టిన కథ అని, మట్టి మనుషులతో తీసిన సినిమా ఈ ,"కొత్త సినిమా" (సినిమా పేరే కొత్త సినిమా) అని తెలిపారు. ఈ సినిమాలో నటించిన అందరూ కొత్తవాళ్లే నని వారికి కొన్ని సంవత్సరాలుగా శిక్షణ ఇచ్చి నా కథకు అనుకూలంగా వారిని మలుచుకొని తీశానని వారు కూడా కథకు అనుకూలంగా మారడం మంచి విశేషం అని అన్నారు. 'బాహుబలి సినిమా అందరూ తీయలేరు, కానీ ఎవరి సినిమా వాళ్ళకు బాహుబలే' అనే లైన్ పోస్టర్ లో ఆకర్షణ గా నిలిచింది.

# గొర్రెలు,మేకలకు ఉచితంగా నట్టల నివారణ కార్యక్రమం

- పాల్గొన్న మండల పశు వైద్యాధికారి అన్వేష్

**బోనకల్,డిసెంబర్ 27,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని కలకోట,బ్రహ్మణపల్లి గ్రామాలలో శనివారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్యసిబ్బంది చేత ఉచిత నట్టల నివారణ మందు ప్రతి గొర్రెలు,మేకలకు ఉచితంగా వేయడం జరిగిందని మండల పశువైద్యాధికారి అన్వేష్ తెలిపారు.ఈ ఉచిత నత్తల మందుల పంపిణీ కార్యక్రమాన్ని గొర్రెల మేకల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి అన్వేష్,పశు వైద్య సిబ్బంది నాగేంద్ర,గోపాలమిత్ర నాగేశ్వరావు,పశు మిత్ర త్రివేణి, కృష్ణవేణి ఉన్నారు.



## రాష్ట్ర కథ శివిర్ కు మండల విద్యార్థిని

**మహాదేవపూర్ డిసెంబర్ 27 ( డిడి 9వార్త )**



గుజరాత్ లోని రాజకోట్ లో శ్రీ వేదిక్ మిషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రకథ శివిర్ కు మహాదేవపూర్ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థిని అనుజ్ఞ ఎంపిక అయింది. భూపాలపల్లి జిల్లా నుండి నలుగురు విద్యార్థులు ఎంపికవగా అందులో మహాదేవపూర్ బాలికల పాఠశాల కు చెందిన వసంత అనుజ్ఞ ఒకరు. ఈ నెల 27 నుండి జనవరి 4 వరకు వివిధ కార్యక్రమాలలో శిక్షణ పొందుతుంది. ఈ కార్యక్రమానికి తనను ఎంపిక చేసిన తెలంగాణా విద్యాశాఖకి, భూపాలపల్లి విద్యాధికారి ఎం రాజేందర్ , సైన్స్ అధికారి బి స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందానికి విద్యార్థిని వసంత అనుజ్ఞ, విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## పెద్దపల్లి సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డీసీపీ బి. రామ్ రెడ్డి

- **పెండింగ్ కేసులపై దృష్టి సారించి, నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశాలు**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 27 (డిడి9 వార్త):**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని డీసీపీ బి. రామ్ రెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్, క్రైం రికార్డు, ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్‌లను ఆయన పరిశీలించారు.

సర్కిల్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను, పెండింగ్ మరియు ట్రయల్‌లో ఉన్న కేసుల వివరాలను డీసీపీ సమీక్షించారు. ముఖ్యంగా పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు జరగాలని, ఎస్ఓపీ ప్రకారం విచారణ చేపట్టాలని అధికారులకు సూచించారు.

అలాగే సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచుగా తనిఖీ చేస్తూ సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని ఆదేశించారు. శాంతి భద్రతల పరిరక్షణ, గ్రామాల్లో పెట్రోలింగ్, డయల్-100 ఫిర్యాదులపై సత్వర స్పందన వంటి అంశాలపై సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజలకు సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. ఈ తనిఖీలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎస్సై లక్ష్మణరావు, పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# అడవుల్లోఓఅద్భుతం,,,ఆహ్లాదం పర్యాటకం..!!

- **పర్యాటకులను కనువింధుచేసె బ్లాక్ బెర్రి,ఏర్పాట్లు,,**
- **అటవీశాఖ అద్బుతమైన ఏర్పాట్లు,,హనీమూన్ తలపించె,,,**
- **మేడారం దర్శనం భక్తులు ఈహనిమూన్ చూస్తె ఆశ్చర్య పోతారు,**
- **ప్రారంభించిన మంత్రిసీతక్క, కలెక్టర్ ,ఎస్పి కేకన్ ,,**

**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త డిశంబర్ 27**



ఏజెన్సీ అడవుల్లొ ఓ అద్భుతం ఏర్పాటు చేశారు అటవీశాఖ అద్వర్యంలొ ఈహనిమూన్ దట్టమైన అడవిలొ జలగలంచ వాగు సమీపంలొ ఆహ్లాద కరమైనదిగా ఉంటుది చలికాలం వెచ్చగా, వేసవికాలం చల్లగా, వర్షాకాలం ఉబ్బగా ఉంటుంది, పర్యాటక రంగానికి పెద్దపీటను ప్రభుత్వం వేసింది, ములుగుజిల్లాలోని పస్రా తాడ్వాయి మద్య అడవిలొ ఇది ఉంటుంది, ఇ గుడిసెలను ఇగ్లూలు వేసె డేరాల వలె ఉన్నందున అదేపేరొచ్చింది, అటవీశాఖ పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేయడం ఎంతొ గొప్పతనంగా అనిపిస్తుంది,ప్రదానరోడ్డు నుంచి లోపలికి కిలోమీటర్ ఉంటుంది,

**హనీమూన్ వలెనె ఉంటుంది!**

జలగలంచ సమీపంలొ అడవిలొ ఉన్న ఈబ్లాక్ బెర్రి హనీమూన్ ను తలపించె విధంగా ఉంటుంది,చిన్న,చిన్న గుడిసెలను ఏర్పాటు చేసి ఓక ఇద్దరు వ్యక్తులు రోజుపాటు ఉండేవిధంగా ఉంటంది గుట్టమీద పెద్ద ఎత్తైన మంచి నిర్మించారు ఈమంచెను ఎక్కినట్లయితె గోదావరి తీరప్రాంతం, చత్రీష్ గడ్ రాష్టం అడవులుకనిపిస్తాయి, ఆ విధంగా ఈ మంచ ఉంటుంది అడవులు ఎక్కడొక్కడ నరికివేతకు గురైనాయి, వాగులు ఎక్కడెక్కడ ప్రవహిస్తున్నాయి,ఆ విషయం అంతాక్షణ్ణంగా పరశీలించ వచ్చును, వాగుపక్కన బాగా ఇసుకదిబ్బ ఉంది దీనిపైనె గుడెసెలను ఏర్పాటు చేశారు,

**క్రీడాప్రాంగనం, రెస్టారెంట్,,!!**

అడవిలొ ఉన్నటువంటి ఈపర్యాటక ప్రాంతంలొ పర్యాటకులు ఉల్లాసం పొందుటకు క్రీడాప్రాంగనాన్ని ఏర్పాటే కూడ చేశారు, షటిల్ వాలీబాల్ ,కబడ్డీ ఆటస్థలాన్ని ఏర్పాటు చేయడం విశేషంగా ఉందంటున్నారు, పొరుగుదేశాలు,,పొరుగూరాష్టాలనుంచి వచ్చిన సందర్శకులు ఆట్లాడుకొనే ఉల్లాసం పొందుతారు, ఇష్టమైన రుచికరమైన వంటకాలు, బ్రేక్ పాస్టు, టిఫిన్ రాత్రికి ఫలహారం ఇలాంటివి తయారు చేసెందుకు ముంబాయికి చెందిన నులుగురు స్టార్ హోటల్స్ ఏర్పాటు చేయించారు, ఇదంతా పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చారు,

**అడవిలొ హనీమూన్ ప్రారంభించిన సీతక్క,!!**

అడవిలొ హనీమూన్ తలపించె విధంగా బ్లాక్ బెర్రిని మంత్రిసీతక్క ప్రారంభించారు జిల్లాకలెక్టర్ దివాకర్ టి ఎస్ ఎస్పి కేకన్ ,డి ఎస్పి క్రీడాప్రాంగణం ప్రారంభించారు, అటవీశాఖ డి ఎఫ్ ఓ,,ఎ ఫ్ డి ఓ మండల అధికారులు రేంజర్లు తాడ్వాయి, పస్రా,,మేడారం, రేంజర్లు సిబ్బంది తహశీల్దార్ పస్రా సి ఐ దయాకర్ ,తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డితదితరులు ఎంతొబాగుందని మంత్రి,కలెక్టర్ ,,ఎస్పి అన్నారు

## జూలపల్లి మండల నూతన సర్పంచులను సన్మానించిన
# మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**డిడి9వార్త / పెద్దపల్లి డిసెంబర్ 28:**

జూలపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో నూతనంగా గ్రామపంచాయతీ సర్పంచులుగా బాధ్యతలు స్వీకరించిన పాఠకుల అనూష (జూలపల్లి) మరియు తొగరు శ్రీనివాస్ (పెద్దాపూర్) ఈ రోజు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆహ్వానం మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రానికి విచ్చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచులను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి శాలువాలతో సన్మానించి వారికి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన గ్రామ ప్రజలకు, నాయకులకు, పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు నమ్మకం ఉంచి ప్రముఖ బాధ్యతలు అప్పగించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, గ్రామాభివృద్ధి పట్ల నిబద్ధతతో పనిచేయాలని సర్పంచ్ మరియు పాలకవర్గాలకు సూచించారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేయాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్ , పటాకుల అనిల్,అంకూస్, శ్రీనివాస్, బి ఆర్ ఎస్,నాయకులు తదితరులు ఉన్నారు.

# మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

- **కన్నాల గ్రామంలో పేదలకు బియ్యం పంపిణీ***

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 27 (డిడి9 వార్త):**



మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను సేవాకార్యక్రమంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నాల గ్రామంలో బుజ్జక్క @ కాసర్ల రాజేశ్వరి, మొదటి వార్డు మెంబర్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవి లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ... గూడూరు శ్రీనివాసరావు రామగుండం ఎంఆర్వోగా పనిచేసిన సమయంలో ప్రజలతో మమేకమై, నిజాయితీగా విధులు నిర్వహిస్తూ ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్న అధికారిగా గుర్తింపు పొందారని అన్నారు. అటువంటి అధికారికి జన్మదిన వేడుకలను సేవాకార్యక్రమంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పేదలు, నిరుపేదల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.




# కొండరెడ్ల మారుమూల గ్రామాల్లో మంత్రి తుమ్మల పర్యటన

- **డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు శంకుస్థాపన**
- **దమ్మపేట మండలం పూసుకుంట గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు**
- **ఆదివాసీ గిరిజన రైతులకు పరికరాల పంపిణీ**
- **ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్‌లో పామాయిల్ మొక్కలు నాటిన మంత్రి**

**అశ్వారావుపేట,డిసెంబర్ 27, (డిడి9 వార్త):**

మారుమూల కొండరెడ్ల గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శనివారం పర్యటించారు.

దమ్మపేట మండలం పూసుకుంట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో మంత్రి, ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా పామాయిల్ మొక్కలను నాటారు.

అలాగే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, ఆదివాసీ గిరిజన రైతులకు పవర్ స్ప్రేయర్లు, పవర్ మిల్స్, సోలార్ లైట్లను మంత్రి తుమ్మల చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ— ఆదివాసీ గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ఐటీడీఏ ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పన ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ఆదివాసీ ప్రాంతాల్లో వ్యవసాయం చేసే రైతులకు విద్యుత్ కనెక్షన్లు, సోలార్ పంప్ సెట్లు అందించాల్సిన అవసరం ఉందన్నారు.

చేతివృత్తులు అంతరించకుండా ఐటీడీఏ ఆధ్వర్యంలో చేయూత అందించాలని, ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఆదివాసీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ఐటీడీఏ నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్జీ–1 ఏరియాలో మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం

- **95 మంది సింగరేణి ఉద్యోగుల రక్తదానం**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 27 (డిడి9 వార్త):**

గోదావరిఖని ఆర్జీ-1 ఏరియాలోని జీవీటీసీ ఆర్జి-I ఆధ్వర్యంలో శనివారం మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. జీఎం డి. లలిత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో సింగరేణి ఉద్యోగులు, బదిలీ వర్కర్లు, కాంట్రాక్ట్ ఉద్యోగులు కలిపి 95 మంది రక్తదానం చేశారు. మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ, సింగరేణి ఏరియా హాస్పిటల్ సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.



# భారీగా తరలివచ్చిన గులాబి శ్రేణులు...

**ఆధైర్య పడకండి, ధైర్యంగా ఉండండి... ఈసారి వచ్చేది మన ప్రభుత్వమేనని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలోనూ పార్టీ బలంగా ఉందని, ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తూ నిజమైన అభివృద్ధిని వివరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. టీఆర్ఎస్ హయాంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో తీసుకొచ్చిన మార్పును ఇంటింటికి వెళ్లి తెలియజేయాలని సూచించారు. రైతుబంధు, రైతుబీమా, మిషన్ భగీరథ, 24 గంటల విద్యుత్, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వంటి పథకాలు ఎలా ప్రజలకు మేలు చేశాయో వివరించాలన్నారు. ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో చురుకుగా పనిచేసి ప్రజలతో నిరంతరం సంబంధం కొనసాగించాలని అన్నారు. ఐక్యతతో ముందుకు సాగితే విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని, ఈసారి రాష్ట్రంలో మళ్లీ టీఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పడుతుందనే ధీమా వ్యక్తం చేశారు...**

- **స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులకు, వార్డ్ నెంబర్ కు సన్మాన కార్యక్రమం..**
- **2029 అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే.**
- **బి ఆర్ఎస్ పార్టీ "కారు" స్పీడ్ , కు అందుకో పోదని .. రేగా**
- **కారు దెబ్బకు హస్తం తలకిందులు కావాల్సిందే.. రేగా**

**పినపాక, డిసెంబర్ 27 (డి డి 9 వార్త)**

మణుగూరు, హనుమాన్ ఫంక్షన్ హాల్ యందు బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ గత రెండు సంవత్సరాల కాలవ్యవధిలో కాంగ్రెస్ పాలనను పూర్తిగా పరిశీలించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, అమలు చేసిన విధానాలు, ప్రజల జీవన పరిస్థితులపై ప్రభావం వంటి అంశాలను కేసీఆర్ లోతుగా అధ్యయనం చేశారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గమనించి, వాటికి సరైన పరిష్కార మార్గాలను ఇప్పటికే సిద్ధం చేశారని చెప్పారు.ఇప్పుడు బి ఆర్ఎస్ పార్టీ "కారు" పూర్తి వేగంతో ముందుకు సాగుతోందని రేగా కాంతారావు స్పష్టం చేశారు. పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొందని, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కార్యకర్తలు సమరానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి ఉందని, అదే బి ఆర్ఎస్‌కు బలంగా మారుతోందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణ తీసుకొచ్చిన నాయకుడు కేసీఆర్ సాధించి అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేదని రేగా గుర్తు చేశారు. రైతుబంధు, రైతుబీమా, మిషన్ భగీరథ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వంటి పథకాలు ప్రజల జీవితాల్లో తీసుకొచ్చిన మార్పును ఆయన వివరించారు. ప్రస్తుతం ఆ పథకాలు నీరుగారిపోయాయని, ప్రజలు మళ్లీ టీఆర్ఎస్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి వచ్చేది బి ఆర్ఎస్ ప్రభుత్వమేనని రేగా కాంతారావు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మాటలకే పరిమితమైందని, టీఆర్ఎస్ మాత్రం చేతలతో పాలన చేసి చూపించిందని అన్నారు. ప్రజలు కూడా ఏ పార్టీ తమకు నిజమైన అభివృద్ధి చేసిందో తెలుసుకున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు రేగా వ్యాఖ్యలకు ఘనంగా స్పందించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. సభ మొత్తం టీఆర్ఎస్ విజయంపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూ ఉత్సాహభరితంగా కొనసాగిందన్నారు.




**అసెంబ్లీ ఎన్నికల్లో వందకి 100% రాసి పెట్టుకోండి.. రేగా**

బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన సభలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది కేవలం కేసీఆర్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఈసారి ఒక్క అసెంబ్లీ సీటు కూడా దక్కదని స్పష్టంగా చెప్పారు. "వందకి వంద శాతం రాసి పెట్టుకోండి, తెలంగాణలో ప్రజలు మరోసారి బి ఆర్ఎస్‌కే పట్టం కట్టబోతున్నారు" అని ఆయన గట్టిగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి వెనక్కి వెళ్లిందని, ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని రేగా విమర్శించారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువత, మహిళలు అందరూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై అసంతృప్తితో ఉన్నారని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు ఇప్పటికీ గుర్తుచేసుకుంటున్నారని తెలిపారు. అదే కారణంగా టీఆర్ఎస్‌కు ప్రజల్లో మళ్లీ ఆదరణ పెరుగుతోందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విశ్వాసం కోల్పోయిందని, స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే దీనికి నిదర్శనమని రేగా పేర్కొన్నారు. సర్పంచ్‌లు, వార్డు మెంబర్లుగా గెలిచిన టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ప్రజల కోసం నిజాయితీగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేస్తే రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించడం ఖాయమని అన్నారు. ఈ సభలో పాల్గొన్న పార్టీ శ్రేణులు రేగా వ్యాఖ్యలకు ఘనంగా స్పందించాయి. కార్యకర్తల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించాలని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించాలని సభలో నినాదాలు చేశారు. కార్యక్రమం మొత్తం బి ఆర్ఎస్ విజయంపై ధీమా వ్యక్తం చేస్తూ ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసిందని పేర్కొన్నారు.



## మణుగూరులో రైతులకు ఎఫ్‌పీఓపై అవగాహన కార్యక్రమం

**మణుగూరు, డిసెంబర్ 27 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) కార్యాలయంలో రైతులకు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (FPO)పై అవగాహన కల్పించే కార్యక్రమం ఈరోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పీఓ , లక్ష్యాలు, రైతులకు కలిగే ప్రయోజనాలపై విస్తృతంగా వివరించారు. ఎఫ్‌పీఓలో సభ్యత్వం పొందేందుకు ప్రతి రైతు రూ.2000 చెల్లించాల్సి ఉంటుందని, దీని ద్వారా ప్రభుత్వ పథకాలు, మార్కెటింగ్ అవకాశాలు, ఆర్థిక లాభాలు పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఎఫ్‌పీఓ ద్వారా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన ధరలు పొందే అవకాశం ఉంటుందని అవగాహన కల్పించారు.

ఈ అవగాహన కార్యక్రమంలో కేటీసీటీ లెక్చరర్ రాజయ్య, పీఐసీ మణుగూరు డి. వెంకటేశ్వర్లు, పీఐసీ పినపాక వరుణ్ కుమార్, సంఘం సీఈఓ కె. సునీల్, సంఘ సిబ్బంది, అలాగే పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండటంతో, ఎఫ్‌పీఓలో సభ్యత్వం పొందేందుకు పలువురు రైతులు ఆసక్తి వ్యక్తం చేశారు.

## టెట్ అభ్యర్థుల ఆవేదన

- **వేరు వేరు జిల్లాలో రాత పరీక్ష**

**వైరా , డిసెంబర్ 27,డిడి9 వార్త :**

టెట్ పరీక్షలు రాస్తున్న ఖమ్మం జిల్లా అభ్యర్థులకు హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాలకు పరీక్ష కేంద్రాలుగా కేటాయించారని ఖమ్మం జిల్లాలోని సెంటర్లకు దరఖాస్తు చేస్తే హైదరాబాదు రంగారెడ్డి మెదక్ జిల్లాలకు వేశారని అంత దూరం ఎలా వెళ్లాలని టెట్ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తగు నిర్ణయం తీసుకుని ఏ జిల్లా వాళ్లకి ఆ జిల్లాలో పరీక్షలు రాసే విధంగా కేటాయించాలని ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అభ్యర్థులు వేడుకుంటున్నారు. తెలియని సుదూర ప్రాంతాలకు వెళ్లి అక్కడ పరీక్షా కేంద్రాలను వెతుకోవాల్సి ఉంటుందని సతమతమై అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని బస్సులు కూడా సమయానికి ఉండకపోవడం ఉన్న రద్దీగా ఉండటం తో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని దయచేసి ప్రభుత్వం టెట్ రాస్తున్న అభ్యర్థుల ఆవేదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలకించి వెంటనే స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరుకుంటున్నారు.



# శెబాష్ .... జిల్లా.. పోలీస్

**-ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**భూపాలపల్లి డిసెంబర్ 27 ( డిడి 9 వార్త )**

జిల్లా లోని పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరుకు జిల్లా పోలీస్ బాస్ శేబాష్ అంటూ కితాబు ఇచ్చారు.జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో శనివారం నాడు జిల్లా స్థాయి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెలవారీ సమీక్షలో భాగంగా జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు అందించిన సేవల విషయంలో పోలీస్ అధికారులు, సిబ్బంది కనబరిచిన పనితీరును ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి కేసులో నాణ్యమైన, బాధ్యతాయుతమైన దర్యాప్తు జరగడం వల్లనే బాధితులకు న్యాయం చేకూరుతుందని, నేరస్తులకు తప్పనిసరిగా శిక్ష పడేలా అధికారులు



సమర్థవంతంగా పనిచేశారని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే సంవత్సరంలో కూడా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, ఎలాంటి జాప్యం లేకుండా విచారణ పూర్తి చేయాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాల ద్వారా విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షణ చేయాలని, దొంగతనాల కేసుల్లో ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించి సొత్తు రికవరీ చేయాలని సూచించారు.సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి తగిన ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల కేంద్రాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసింగ్‌ను కఠినంగా అమలు చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ శ్రీ సంపత్ రావు, కాటారం డిఎస్పి సూర్యనారాయణ,సిఐ లు ఎస్సైలు పాల్గొన్నారు.

### తాగునీటి సమస్యలపై ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా

# ముందస్తు ప్రణాళికలతో అధికారులు పనిచేయాలి

- **ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, మౌలిక వసతుల కల్పనలో రాజీ పడబోమన్న ఎమ్మెల్యే పాయం...**

**మణుగూరు. డిసెంబర్ 27 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లో ప్రజలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్



పనులను శనివారం నాడు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం అధికారులతో మాట్లాడుతూ.. ఈ నిర్మాణ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా,నాణ్యతా ప్రమాణాలకు కట్టుబడి చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ఆరోగ్యం,భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనుల్లో వేగం పెంచి, నిర్దేశించిన గడువు లోపలే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భగత్ సింగ్ నగర్ తో పాటు, పరిసర కాలనీల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు నిరంతరం అందేలా ఈ వాటర్ ట్యాంక్ ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ డిఈ శ్రీనివాసరావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ అరుంధతి,మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు శివ సైదులు,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు ఎమ్ డి. రహీమ్ పాషా మరియు మండల కాంగ్రెస్ నాయకులు,మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ఎస్ పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక..

- **బట్టుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా ఏకగ్రీవం...**
- **ముద్ధం సాంబయ్య ..**

**కరకగూడెం , డిసెంబర్ 27( డి డి 9 వార్త)**

మణుగూరు హనుమాన్ ఫంక్షన్ హాల్ యందు బి ఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో భట్టుపల్లి గ్రామపంచాయతీ యందు నూతన గ్రామ అధ్యక్షునిగా ముద్ధం సాంబయ్యను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీలో .ఉపాధ్యక్షులుగా: ఉప్పలి ఆదినారాయణ.ఓర్స సత్యనారాయణ

.ప్రధాన కార్యదర్శి: ముద్దం సతీష్, గవిని లింగయ్య ,సూర మధు..

.ప్రచార కార్యదర్శి: బిర్ర విష్ణు, ఉప్పల కాంతారావు, కరకపల్లి శ్రీను..

కోశాధికారి: ఎగ్గడి భాస్కర్, సారిక లింగయ్య , గిరి చెట్టి బుచ్చయ్య...

గౌరవ సలహాదారులు: , ముద్ద వెంకన్న, సూర వెంకన్న, , కుంటి గొర్ల వెంకన్న,కొమరం నరసయ్య, తోలెం రాంబాబు, ఎల్ల గౌడ్, సమ్మయ్య, వెంకన్న...

పార్టీపై నమ్మకం, నిరంతర సేవా భావాన్ని గుర్తించి సాంబయ్యకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు నాయకులు తెలిపారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి, కార్యకర్తలను సమన్వయంతో ముందుకు నడిపించాలని ఆయనను కోరారు.

ఈ కార్యక్రమంలో రేగా కాంతారావు మాట్లాడుతూ, పార్టీ విజయంలో గ్రామ అధ్యక్షుల పాత్ర కీలకమని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా కృషి చేయాలని సూచించారు. టీఆర్ఎస్ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీకి మద్దతు పెంచాల్సిన బాధ్యత గ్రామ నాయకులపై ఉందన్నారు. కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన గ్రామ అధ్యక్షునికి శాలువా కప్పి ఘనంగా అభినందనలు తెలిపారు...



# పాయంకు కోవర్టుల సెగ..



**పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో కోవర్టుల కలకలం మరోసారి తెరపైకి వచ్చింది. పార్టీలోనే ఉండి ప్రత్యర్థులకు మద్దతిచ్చే నేతలపై అసంతృప్తి వెల్లువెత్తుతోంది. సమితి సింగారం పంచాయతీ కేంద్రంగా వివాదం ముదిరింది. మాట తప్పారన్న ఆరోపణలతో మండల స్థాయిలో ఘాటు మాటల యుద్ధం కొనసాగుతోంది. టిడిపి నేతల ప్రెస్ నోట్ కు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కౌంటర్ ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థి బచ్చల భారతి బహిరంగ హెచ్చరికలు జారీ చేశారు. రాబోయే జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలపై ఈ చీలికల ప్రభావం పడే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. హైకమాండ్ దృష్టికి ఈ వ్యవహారం చేరే అవకాశాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.**

- **మాట తప్పిన నేతలు విశ్వాసం కోల్పోతున్నారు.!**
- **సింగారం పంచాయతీ వివాదం ముదురుతోంది..**
- **నాయకుల మధ్య ఘాటు మాటల యుద్ధం..**
- **పార్టీకి పెను నష్టం ముంచుకొస్తోందా ..**
- **హైకమాండ్ దృష్టికి చేరుతున్న ఫిర్యాదులు..**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిడి9 వార్త**

పినపాక నియోజకవర్గ రాజకీయాలు మరోసారి మంటలు రాజేస్తున్నాయి. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లకు కోవర్టుల గండం పట్టుకుందని కాంగ్రెస్ వర్గాలు బహిరంగంగా మాట్లాడుకుంటున్నాయి. పార్టీలోనే ఉండి పార్టీకి వెన్నుపోటు పొడిచే నేతలపై ఆయన ఇటీవల ఘాటుగా స్పందించారు. పార్టీకి నష్టం చేస్తే హైకమాండ్‌కు ఫిర్యాదు చేస్తానని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.

అయినా, "చెట్టు కొమ్మను తానే నరుక్కునేలా" కొందరు నేతల తీరు కొనసాగుతోందని పార్టీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. సమితి సింగారం పంచాయతీ కేంద్రంగా ఈ వివాదం చెలరేగింది. గత శాసనసభ ఎన్నికల్లో తమ మద్దతుతోనే ఎమ్మెల్యే గెలిచారని టిడిపి నాయకులు చెప్పుకొస్తున్నారు. ఆ సమయంలో తమకు పంచాయతీ స్థానం ఇస్తామని మాట ఇచ్చారని వారు ఆరోపిస్తున్నారు. కానీ ఇప్పుడు తమకు నచ్చిన వారికే ఆ స్థానం కేటాయించారని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మాట మీద నిలబడని చోటే మేము మాట తప్పాల్సి వచ్చింది. అంటూ టిడిపి నేతలు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. నిన్న టిడిపి నేత సోషల్ మీడియాలో ఇచ్చిన సందేశం రాజకీయాల్లో వేడి పెరిగింది. దానికి వెంటనే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పిర్నాకి నవీన్ కౌంటర్ ఇచ్చారు. ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం పత్రికల్లో సోషల్ మీడియాలోనూ చర్చకు దారితీసింది. ఇదే సమయంలో టిడిపి తరఫున సింగారం సర్పంచ్ బరిలో ఉన్న బచ్చల భారతి శనివారం రంగంలోకి దిగారు. మీరు మాట తప్పారు గనక మేము మాట తప్పాల్సి వచ్చింది. అంటూ ఆమె ఘాటుగా స్పందించారు. మమ్మల్ని విమర్శించే ముందు, మేము రాజకీయాలు చేసినప్పుడు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎక్కడున్నాడో తెలుసుకుని మాట్లాడాలి అంటూ ఘాటుగా హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు పినపాక రాజకీయాల్లో మరోసారి చర్చకు దారి తీసాయి. ఈ వివాదం కాస్త రాబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలపై తీవ్ర ప్రభావం పడే సూచనలు కనిపిస్తున్నాయి.ఎమ్మెల్యే పాయం వర్గం, ఇటు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన టిడిపి వర్గం మధ్య సంధి కుదరకపోతే పరిస్థితి మరింత చేదుగా మారనుందని చర్చ సాగుతోంది. ఇంటి గొడవ ఇల్లు కాల్చేదాకా పోతుందా అన్నట్లు కాంగ్రెస్ లోపలి కోవర్టుల వ్యవహారం పార్టీకి భారంగా మారుతోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. కోవర్టులు పక్క ప్రణాళికలతోనే చక్రం తిప్పుతున్నారనే అనుమానాలు కార్యకర్తల్లో వ్యక్తమవుతున్నాయి. ఒక్కో మాట ఒక్కో మంటగా మారి పార్టీ బలం బలహీనపడే పరిస్థితి తలెత్తుతోందని విశ్లేషకులు అంటున్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ చీలికలు కొనసాగితే కాంగ్రెస్ పార్టీకి నష్టం తప్పదన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. కొందరి వ్యవహారం పార్టీని ముంచుతోందని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పుడు హైకమాండ్ దృష్టి ఈ వ్యవహారంపై పడితేనే పరిస్థితి చల్లారే అవకాశం ఉందని అంటున్నారు. లేకపోతే పినపాకలో రాజకీయ మంటలు మరింత రాజుకునే సూచనలు కనిపిస్తున్నాయి.

# 2025లో నేరాలకు కట్టడి: రామగుండం పోలీస్ కమిషనరేట్ ఘన విజయం

- **ముందస్తు పోలీసింగ్, పటిష్ట నిఘాతో పెరిగిన ప్రజల నమ్మకం**
- **నూతన సంవత్సరంలో మరింత భద్రతే లక్ష్యం**
- **సీపీ అంబర్ కిషోర్ ఝా**



**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 27 (డిడి9 వార్త):**

2025 సంవత్సరంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రధాన నేరాలు 2024తో పోలిస్తే గణనీయంగా తగ్గినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వెల్లడించారు. లాభం కోసం హత్యలు, దోపిడీలు, గృహ దొంగతనాలు, హత్యాయత్నాలు, అత్యాచారాలు, అల్లర్లు, మోసాలు వంటి తీవ్రమైన నేరాలు తగ్గడం సమర్థవంతమైన ముందస్తు పోలీసింగ్, సాంకేతిక నిఘా, శాఖల మధ్య సమన్వయం ఫలితమని తెలిపారు.

కొన్ని నేర విభాగాల్లో స్వల్ప పెరుగుదల ఉన్నప్పటికీ, సీసీ కెమెరాల విస్తరణ, విజిబుల్ పోలీసింగ్, రాత్రి పేట్రోలింగ్, ఆకస్మిక వాహన తనిఖీలు, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల ద్వారా నేరాల గుర్తింపు, స్పందన మరింత బలోపేతం అయ్యిందన్నారు. 2025లో ఆస్తి నష్టం రికవరీ శాతం 22 శాతం పెరిగినట్లు వెల్లడించారు.

ఎన్నికల బందోబస్తులో పూర్తి విజయం

ఎమ్మెల్సీ ఎన్నికలు-2025, గ్రామపంచాయతీ ఎన్నికలు-2025 సందర్భంగా పటిష్టమైన పోలీస్ బందోబస్తుతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. వేలాది మంది సిబ్బందితో ముందస్తు ప్రణాళికాబద్ధంగా భద్రతా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

**మత్తు పదార్థాలపై జీరో టాలరెన్స్**

గంజాయి, మత్తు పదార్థాల రహిత కమిషనరేట్ లక్ష్యంగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఎన్డిపిఎస్ కేసుల్లో భారీగా గంజాయి స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. అవసరమైతే పిఐటి ఎన్డిపిఎస్ చట్టం కింద చర్యలు తప్పవన్నారు.

**మహిళలు, బాలల భద్రతకు ప్రాధాన్యం**

షీటీమ్స్ ద్వారా మహిళా భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, ఈవ్‌టీజింగ్‌పై కఠిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ ద్వారా వందలాది బాలలను రక్షించినట్లు వివరించారు.

**సైబర్ నేరాలపై కఠిన చర్యలు**

సైబర్ మోసాలపై అవగాహనతో పాటు, కోట్ల రూపాయల మోసపోయిన సొమ్మును రికవరీ చేసి బాధితులకు తిరిగి అందించినట్లు సీపీ తెలిపారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వేలాది పోయిన మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

**రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ**

"అరైవ్... అలైవ్" కార్యక్రమం కింద ప్రమాద ప్రాంతాల్లో సంయుక్త తనిఖీలు నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో జరిమానాలు, జైలు శిక్షలు విధించినట్లు తెలిపారు.

**ప్రజలతో కలిసి శాంతియుత సమాజం**

ప్రజలు పోలీస్ శాఖతో కలిసి పనిచేసినప్పుడే శాంతియుత, సురక్షిత సమాజం సాధ్యమని సీపీ పిలుపునిచ్చారు. 2026లో నేర నియంత్రణ, మహిళల భద్రత, ట్రాఫిక్ క్రమశిక్షణపై మరింత దృష్టి సారిస్తామని తెలిపారు.





# బలరామావతారంలో భక్తులను అలరించిన భద్రాద్రి రామయ్య

- **వైభవంగా సాగుతున్న అధ్యయనోత్సవాలు**

**భద్రాచలం, డిసెంబర్ 27 (డిడి9 వార్త)**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారు బలరామవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా రామాలయంలో బలరామావతారంలో అలం కరించిన స్వామివారిని భక్తుల సందర్శనార్థం కాసేపు బేడా మండపంలో వేంచేపు చేశారు. అనంతరం భద్రాచలం లారీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బాజాభజంత్రీలు, కోలాటాల నడుమ మిథిలా స్టేడియంలోని వేదికపైకి తీసుకొచ్చి కొలువుదీర్చారు. అర్చకులు స్వామి వారికి నైవేద్యం హారతి సమర్పించాక, భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. తిరువీధి సేవ అనంతరం స్వామివారిని తిరిగి ఆలయానికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు, ఏఈవోలు శ్రావణ్‌కుమార్, భవానీ రామకృష్ణ పాల్గొన్నారు. నేడు స్వామి వారు శ్రీకృష్ణ అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.



# మహాత్మా గాంధీ పేరు తొలగించడంపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం

- **బిజెపి ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం**
- **తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు**



**బోనకల్,డిసెంబర్ 27,(డీడీ9 వార్త):**

యూపీఏ హయాంలో ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ పేద బడుగు బలహీన వర్గాల కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది.కానీ బీజేపీ ప్రభుత్వం ఆ చట్టాన్ని గాంధీ పేరును లేకుండా రద్దు చేయడానికి ఒక బిల్లును లోక్ సభలో ఆమోదించడం ద్వారా బీజేపీ ప్రభుత్వం ఒక ఆందోళనకరమైన మరియు ఉద్దేశపూర్వక చర్య తీసుకుందని దీనికి నిరసనగా నేడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరుగుతుంది మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గారి దుర్గారావు తెలిపారు,ఇది ఒక సాధారణ శాసన ప్రక్రియ కాదు.ఇది ఒక చారిత్రాత్మక,హక్కుల ఆధారిత ప్రజా చట్టాన్ని బలహీనపరచడానికి మరియు భారతదేశపు అత్యంత గుర్తింపు పొందిన సంక్షేమ చట్టం నుండి మహాత్మా గాంధీ పేరును, విలువలను తొలగించడానికి ఒక పథకం ప్రకారం వేసిన రాజకీయ ఎత్తుగడ అని దుర్గారావు అన్నారు, దీనిపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అందులో భాగంగా సోమవారం మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మండలంలోని నూతన ప్రజా ప్రతినిధులు,వార్డు మెంబర్లు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,గ్రామ నాయకులు,మహిళా,యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎంత అద్వాన్నమో... ఈపైపైలై నుపనులు..!!

- **ఆర్టీసి వైజంక్షన్ మూలమలుపు వద్ద పైపులైను,,**
- **అధికారుల పట్టింపులేదు,,కాం ట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు,**
- **నాణ్యతలేక కొట్టుకు పోయెవి ధంగా పనులు,,**
- **లక్షలనిధులు దుర్వినియెగం చేసినట్లేనా,,?**



**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త డిశంబర్ 27**

మేడారం పనులు నాణ్యతగా చేయలని మంత్రులు పదే,పదె ఆదేశిస్తున్నారు కాని సంబందితశాఖ అధికారులు ఆ ఆదేశాలను గాలికివదిలేశారు,కాంట్రాక్టర్లు సైతం ఇష్టారాజ్యంగ చేస్తున్నారు లక్షలాదిమంది వాహనాలు, వందలాది ఆర్టీసిబస్సులు ప్రయణికులను మేడారానుకి చేరవేస్తుంటాయి ప్రధానంగా ఈరోడ్డు రద్దిగా ఉంటుంది అలాంటిది ఈమూలమలుపు వద్దనిర్మించె పైపులైను కల్వర్టునిర్మాణం నాణ్యతగా చేయవలసి ఉఅదంటున్నారు కాని పైపులకింద సిమెంట్ కాంక్రీట్ వేసి వరదవస్తె పైపులు కొట్టుకుపోకుండా పటిష్టంగా ఉంటాయి కాని పనులు మాత్రం నాసిరకంగా పైపు కిందమట్టిపోసి పూడ్చారు చూసెప్రయణికులు రాజకీయనాయకులు చెప్పారు అయినప్పటికి గుమస్తాలుపట్టించుకోలెదు కూలీలు మాకేమి తెలవదన్నట్లుగా చేసివదిలేశారు

**పనులపేరుతొ లక్షలు దుర్విని యెగం,,!!**

పనులపేరుతొ లక్షలాదిరూపాయలు దుర్వినియెగం చేస్తున్నారు, జాతర పనులంటేనె అధికారులకు కాంట్రాక్టర్లకు ఇష్టారాజ్యంగా అయిపోతుంది, పనులు నాణ్యతగా చేయకుండా హడా ఉడిగా దులిపేస్తున్నారు ఈకల్వర్టు పైపులైను పనులను ఏమాత్రం అధికారులు చూసినదాఖలాలు లేవంటున్నారు, ఈపనులు కూడ మున్నాళ్ల ముచ్చటగానె ఉన్నట్లుగా చేస్తున్నారు, ఇలాంటిపనులపైన క్వాలిటికంట్రోల్ అధికారులు కూడచూసిన దాఖలాలు లేకుండా పోయాయి,

# తెలంగాణ టీన్ ఇండియా' విజేత ప్రీతి యాదవ్‌కు ఘన సన్మానం

- **శ్రీ చైతన్య పాఠశాల ప్రతిభకు దక్కిన గౌరవం: యాజమాన్యం హర్షం**



**భద్రాచలం, డిసెంబర్ 27 (డి డి9 వార్త)**

రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీల్లో 'తెలంగాణ టీన్ ఇండియా' అవార్డును కైవసం చేసుకున్న ప్రతిభావంతురాలు ప్రీతి యాదవ్‌ను శనివారం భద్రాచలంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రీతి యాదవ్ తన అద్భుతమైన ప్రతిభతో పాఠశాల పేరును రాష్ట్ర స్థాయిలో మారుమోగేలా చేసిందని కొనియాడారు. ఆమె సాధించిన ఈ విజయం కేవలం వ్యక్తిగతమైంది మాత్రమే కాదని, పాఠశాలకు, తోటి విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.

**కృషి ఉంటే సాధ్యం కానిది లేదు:**

ప్రీతి యాదవ్ చూపిన నిబద్ధత, కఠిన శ్రమ ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని వారు తెలిపారు. ఈ విజయం వెనుక ఆమె చేసిన కృషి ప్రశంసనీయమని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం శ్రీ చైతన్య ఏజీఎం, కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాల్ మరియు ఇన్‌చార్జీలు ఆమెను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మరిన్ని జాతీయ స్థాయి అవార్డులను గెలవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని ప్రీతి యాదవ్‌ను అభినందించారు.

# వాహనంలో తరలిస్తున్న 5.3 కేజీల ఎండు గంజాయి పట్టివేత

**భద్రాచలం, డిసెంబర్ 27 (డిడి9 వార్త )**

భద్రాచలంలో శనివారం ఆర్టీఏ చెక్‌పోస్టు వద్ద జిల్లా ఎక్సైజు ఎన్‌ఫోర్సుమెంటు అధికారులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా కారులో తరలిస్తున్న 5.3 కేజీల ఎండు గంజాయిని పట్టుకున్నారు. అనుమానాస్పదంగా వస్తున్న టీఎస్05యుఏ8153 అనే నెంబరు గల కారును ఆపి తనిఖీ చేయగా అందులో ఎండు గంజాయి ఉండటంతో వాహనంలో ఉన్న ఒడిశాలోని మల్కనగిరికి చెందిన శిబ్ శంకర్ సర్దార్‌తో పాటు కారు, సెల్‌ఫోను స్వాధీనం చేసుకున్నారు. నిందితున్ని భద్రాచలం ఎక్సైజు స్టేషన్‌కు తరలించారు.



# బొక్క కోసం బతికే బొమ్మల నాయకుడికి బచ్చల భారతి వార్నింగ్..

- **--అర్హత లేని నోరు తెరిస్తే నాలుక చీరేస్తాం..**
- **పినపాక రాజకీయాలకు మేమే పునాది..**

**మణుగూరు, డిసెంబర్ 27, (డిడి9 వార్త ) ఆర్సి..**

బొక్క కోసం కుక్కలా ఎదురుచూస్తూ మండల అధ్యక్ష పదవి కోసం అర్హత లేని స్టేట్‌మెంట్లు ఇస్తున్న నవీన్ తన స్థాయిని గుర్తుంచుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకురాలు, మాజీ సర్పంచ్ బచ్చల భారతి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తెలుగుదేశం పార్టీపై ఎమ్మెల్యే తీరుకు నిరసనగా రాష్ట్ర నాయకుడు వట్టం నారాయణ దొర చేసిన వ్యాఖ్యలపై విషయం తెలియకుండా నవీన్ ఖండిస్తున్నానంటూ చేసిన ప్రకటనలు హాస్యాస్పదంగా, హాస్యానికి మించిన అవమానకరంగా ఉన్నాయని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పినపాక నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ దమ్ము ఏంటో తెలిసే కాంగ్రెస్ ఎమ్మెల్యే స్వయంగా తమ కార్యాలయానికి వచ్చి మద్దతు కోరిన విషయాన్ని గుర్తు చేస్తూ ఆనాడు కాంగ్రెస్ పార్టీని గెలిపించిన శక్తి టిడిపి మద్దతే అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారని స్పష్టం చేశారు. అలాంటి చరిత్ర తెలియకుండా, రాజకీయ పునాది లేని నవీన్ అడ్డగోలు మాటలు మాట్లాడటం మానుకోకపోతే, నాలుక చీరేసే విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. వట్టం నారాయణ దొర మాటల్లో తప్పు ఉంటే, గౌరవ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పందించాలి. కానీ, మండల అధ్యక్ష పదవి కోసం కక్కుర్తి పడే నువ్వు మా గురించి మాట్లాడటం అంటే చీమ చెట్టుపై వాదం చేసినట్లే అని ఘాటుగా వ్యాఖ్యానించారు. పాయం వెంకటేశ్వర్లు తమ కార్యాలయానికి మద్దతు కోరి వచ్చిన రోజున నవీన్ ఎక్కడ ఉన్నాడో ఒకసారి పరిశీలించుకోవాలని, అంత దమ్ము ఉంటే ఆనాడు ఎందుకు తమ వద్దకు వచ్చారో తమ నాయకుల్ని అడిగి తెలుసుకోవాలని సవాల్ విసిరారు.పదేళ్లు సర్పంచ్‌గా ఉండి సమితి సింగారం పంచాయతీని పట్టించుకోలేదని విమర్శించే నువ్వే తమ కుటుంబాన్ని పొంగులేటి గారి వద్దకు తీసుకెళ్లి తమ పాలనపై పొగడ్తలు చెప్పిన రోజున ఈ జ్ఞానం ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేక ఈరోజు మాట్లాడుతున్న తీరు పాలు తాగి రొమ్ము గుద్దిన వేషం అని దుయ్యబట్టారు. గిరిజనులను చిన్నచూపు చూసే తప్పుడు మాటలు మాట్లాడితే తాటతీస్తామని హెచ్చరిస్తున్నాం అని స్పష్టం చేశారు. మాకు మద్దతు ఇచ్చిన నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి నాయకులేనని గుర్తుంచుకోవాలని, మాట మీద నిలబడే నాయకుల గురించి మాట మీద నిలబడలేని వారు మాట్లాడటం అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లే అని తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. ఇప్పటికైనా తన అర్హత స్థాయిని గుర్తుంచుకుని మాట్లాడాలని బచ్చల భారతి సూచించారు...

